విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 24 మే 2024 8 పేజీలు

కాయ్ రాజా కాయ్

- ఎన్నికల ఫలితాల గడువు దగ్గరపడటంతో ఊపందుకున్న బెట్టింగ్స్
- ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చు రూ.1200 కోట్లు పైమాటే
- బెట్టింగ్స్‌లోను చేతులు మారుతున్న వందల కోట్లు
- టీడీపీ విజయావకాశం ఖాయం అంటూ అత్యధికంగా బెట్టింగ్స్
- కీలకంగా మారిన ఎంపీ అభ్యర్థి గెలుపోటములు
- క్రాస్ ఓటింగ్‌పైన బెట్టింగ్స్
- వైసీపీ నేతలు కూడా టీడీపీ గెలుపుపై బెట్టింగ్స్
- ఫలితాలపై ఉత్కంఠ

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :
అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సమయం దగ్గర పడటంతో జిల్లాలో బెట్టింగ్స్‌లు భారీగా ఊపందుకుంటున్నాయి. ఈ నెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా, టీడీపీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులు సుమారు రూ.1200 కోట్లపైనే ఎన్నికల్లో ఖర్చు పెట్టగా అదే స్థాయిలో గెలుపోటములపై జిల్లా వ్యాప్తంగా 600 కోట్లకు పైగా బెట్టింగ్స్ జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. జిల్లా వ్యాప్తంగా వందల కోట్లలో చేతులు మారడం జరుగుతుంది. ముఖ్యంగా వైసీపీకి చెందిన ముఖ్య నేతలే టీడీపీ గెలుస్తుందని బెట్టింగ్స్ పెట్టడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గ్రామాల నుంచి పట్టణాల వరకు ఎక్కడ చూసినా పందాల జాతరే కన్పిస్తుంది. నిన్న మొన్నటి వరకు ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్స్‌పై అందరి దృష్టి ఉండగా ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల్లో గెలుపోటములపై బెట్టింగ్స్ జరుగుతున్నాయి. ప్రధానంగా టీడీపీ ప్రభుత్వం విజయం సాధిస్తుందనే అంశంపైనే అత్యధికంగా బెట్టింగ్స్ జరుగుతున్నాయి. సీట్లు ఎన్ని అనే దానిపై లక్ష నుంచి 50 లక్షల వరకు పందాలు కాస్తున్నారు. ఆ తరువాత ఒంగోలు, గిద్దలూరు, దర్శి, కొండేపి నియోజకవర్గాల్లో గెలుపోటములపై పెద్ద ఎత్తున బెట్టింగ్స్ వేస్తున్నట్లు సమాచారం. ఆ తరువాత నియోజకవర్గాల్లో టీడీపీ, వైకాపా అభ్యర్థుల విజయం అత్యధిక ఫలానా బూతుల్లో ఎవరిది ఆధిపత్యం అనేదానిపై కూడా ఈ దఫా ఎన్నికల్లో బెట్టింగ్స్ పెట్టడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది.
అసెంబ్లీ ఎన్నికల పలితాలు ఇంకా 11 రోజుల సమయం ఉండటంతో జిల్లాలో బెట్టింగ్‌లు పెద్ద ఎత్తున ఊపందుకున్నాయి. ఫలితాలు టీడీపీ కూటమికి అనుకూలంగా ఉంటాయనే లెక్కలతో పందెం రాయుళ్లు పెద్ద ఎత్తున బెట్టింగ్స్ మిగతా 2 లో ...

కొత్తరకం దొంగలు..

మండల కేంద్రమైన దోర్నాల్లోని తెల్లవారు జామున దుండగులు ఏకంగా లారీనే ఎత్తుకెళ్లి టైర్లు, బ్యాటరీలు దొంగలించిన సంఘటన పెద్దారవీడు మండలంలోని కర్రోలా గ్రామం వద్ద గురువారం జరిగింది. యాసీన్ కన్‌కు చెందిన లారీను గుర్తుతెలియని వారు దొంగిలించారని అతను స్టేషన్లో ఫిర్యాదు చేశారు. లారీ టైర్లు, డీజలు, ఇతర సామాగ్రిని తొలగించారని దాదాపు 3 లక్షల వరకు తనకు నష్టం వాటిల్లిందని స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశారు.

– పెద్దదోర్నాల, విశాలాంధ్ర

ఈవీఎం గోదాములను సందర్శించిన కలెక్టర్

2లో

ఓట్ల లెక్కింపునకు సిద్ధంగా ఉండాలి

సీఈవో ముకేష్‌కుమార్ మీనా

విశాలాంధ్ర – బాపట్ల : ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా చెప్పారు. ఓట్ల లెక్కింపుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన వీక్షణ సమావేశం ద్వారా మాట్లాడారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి సూచించారు.ఓట్ల లెక్కింపు కేంద్రాలు,ఆ కేంద్రంలో నిబంధనల మేరకు టేబుల్స్ ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు టేబుల్స్ ఏర్పాటుపై ఆయన పలు సూచనలు చేశారు. ముఖ్యంగా స్ట్రాంగ్ రూముల భద్రత,సిసి కెమెరాలు నిఘా ఉండాలన్నారు. ఎన్నికల పరిశీలకులు,అభ్యర్థుల సమక్షంలో పారదర్శకంగా ఓట్ల లెక్కింపు జరగాలన్నారు. ప్రతి అంశాన్ని వీడియోగ్రఫీతో చిత్రీకరించాలని ఆయన సూచించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఓట్ల లెక్కింపు సిబ్బంది నియామకం, బ్యారికేడ్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈసిఐ మార్గదర్శకాల మేరకు జిల్లాలో మిగతా 2 లో ...

విచ్చలవిడిగా బెల్టుషాపులు

6 లో..

కనుల పండువగా భావదేవుని రథోత్సవం

విశాలాంధ్ర – బాపట్ల :
బాపట్లలో భావదేవుని రథోత్సవం కనుల పండువగా జరిగింది. బాపట్ల పట్టణంలో ఎంతో చారిత్రాత్మక ప్రసిద్ధి గాంచిన శ్రీమతుందరపల్లీ రాజ్యాలక్ష్మీ సమేత శ్రీ క్షీర భావన్నారాయణస్వామి 1131వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం బావయ్య వైశాఖ పౌర్ణమి సందర్భంగా స్వామివారి దివ్యరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించి రథంబజారు నుండి సూర్యలంక రోడ్డులోని శ్రీప్రసతాయిజనేయస్వామి దేవాలయం వరకు రథాన్ని ఉత్సవంగా తీసుకెళ్ళి తిరిగి ఆలయానికి చేర్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి రథాన్ని లాగేందుకు ఆసక్తి చూపారు. బాపట్ల పట్టణం అంతా భావనామస్మరణతో బావపురి పలకరించింది. బాపట్ల పరిసరప్రాంతాల నుండే కాకుండా సుదూర ప్రాంతల నుండి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాలలో ఉంటున్న బాపట్ల వాసులు ఉత్సవాలకు ప్రత్యేకంగా విచ్చేసి స్వామివారిక మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. కొంత మంది భక్తులు మొక్కులు

తీర్చుకోగా మరికొందరు పుణ్యంగా భావించి తమకు మేలు జరుగుతుందని రథం లాగేందుకు పెద్దఎత్తున పోటీపడ్డారు. భావదేవ పాహిమాం రాజ్యలక్ష్మీ రక్షమాం శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మీసమేత శ్రీ శ్రీరభావన్నారాయణస్వామి బహుపరాక్ గోవిందా.. గోవిందా అంటూ భక్తులు చేసిన నినాదాలతో రథంబజారు సూర్యలంక రోడ్డు మారుమ్రోగింది. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామివారిని ఉంచి పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆద్యంతం రథోత్సవం విశేషంగా జరిగింది.నా అంటూ భక్తులు చేసిన నివాదాలతో రథంబజారు. సూర్యలంకరోడ్డు మారుమ్రోగింది ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామివారిని ఉంచి పండితులు శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆద్యంతం మిగతా 2 లో ...

ఈవీఎం గోదాములను సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్ గురువారం స్థానిక మామిడిపాలెంలోని ఈ.వి.ఎం. గోదాములను సందర్శించారు. నెలవారీ తనిఖీలలో భాగంగా ఆయన వీటిని సందర్శించి గోదాము షట్టర్లకు వేసిన తాళాలు, వాటి సీలును పరిశీలించారు. గోదాములకు కల్పిస్తున్న భద్రత, సి.సి.టీవీల నిఘా, వీటికి సంబంధించి నిర్వహిస్తున్న రిజిస్టర్లను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఉన్నారు.

రైజ్ కాలేజీ సందర్శన : అనంతరం ఒంగోలు నగర శివారులోని రైజ్ ఇంజనీరింగ్ కాలేజీని కలెక్టర్ సందర్శించారు. ఈ.వీ.ఎం.లను ఇక్కడ భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ ప్రాంగణంలోనే ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ కేంద్రాలకు చేస్తున్న ఏర్పాట్లను కూడా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

సోమేపల్లిలో కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని సోమేపల్లి గ్రామంలో పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సర్చ్ ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ సుమిత్ సునీల్, దర్శి డీఎస్పీ అశోక్ వర్ధన్ ఆదేశాలతో త్రిపురాంతకం సీఐ సుబ్బారావు, యస్ఐ సాంబ శివయ్య ఆధ్వర్యంలో జరిగింది. సోమేపల్లి గ్రామంలో సుమారుగా 8 ద్వి చక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. ఈ వాహనాలు సంబంధించిన సరైన పత్రాలు సమర్పిస్తే వాహనాలను విడుదల చేస్తామని సీఐ సుబ్బారావు తెలిపారు. నేరాలను నియంత్రించేందుకు ఈ కార్డెన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల అనంతరం కౌంటింగ్ సమయంలో గ్రామాల్లో అల్లరులు జరగకుండా ప్రశాంత వాతా వరణం ఏర్పాటు చేయడమే పోలీసుల కర్తవ్యం అన్నారు.ఎవరైనా ఓట్ల లెక్కింపు సమయంలో గ్రామంలో అలజడులు సృష్టిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల పోలింగ్ సమయంలో సహకరించ మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. యస్ఐ శ్రీకాంత్, సర్కిల్ పోలీస్ సిబ్బంది వున్నారు.

ఓట్ల లెక్కింపునకు సిద్ధంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆయనకు వివరించారు.జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించామని,అదే మాదిరిగా ఓట్ల లెక్కింపునకు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామంటూ జిల్లా కలెక్టర్ నివేదించారు.వీక్షణ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ తర్వాత గొడవలకు దిగితే కఠిన చర్యలు

ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : వచ్చే నెల 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ తరువాత ఎవరైనా గొడవలకు దిగితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ హెచ్చరించారు. ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఓటింగ్ శాతం ఎక్కువగా ఉందని, ఎన్నికల్లో ఫలితాలు ఎలా వచ్చినా స్వాగతించాలని, రాజకీయ పార్టీలు గెలుపోటములను సమానంగా చూడాలని సూచించారు. కౌంటింగ్ తర్వాత ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని, ఘర్షణలకు పాల్పడరాదని, గొడవలు, కొట్లాటలు, పరస్పర దాడులకు పాల్పడితే జైలుకు వెళ్లాల్సి వస్తుందని, తద్వారా జీవితాలు దుర్భరంగా మారుతాయన్నారు. సోషల్ మీడియాలో అవాస్తవాలు లేదా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠినంగా వ్యవహరి స్తామన్నారు. ముఖ్యంగా యువత గొడవలు, కొట్లాటలు, పరస్పర దాడులకు దూరంగా ఉండాలని తెలిపారు. లేకపోతే అల్లర్లకు, గొడవలకు పాల్పడిన వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల అనంతరం శాంతి భద్రతలకు, ప్రజాశాంతికి భంగం వాటిల్లకుండా గ్రామాల్లో పల్లె నిద్ర చేస్తున్నామని, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, రికార్డులలో లేని వస్తువులు, వాహనాలు మొదలైన వాటిని గుర్తించేందుకు కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి బాల సుందర్ రావు, సీఐ రాములు నాయక్, ఎస్సై సుదర్శన్, సీఐలు, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

యువత బైక్‌లతో.. ప్రజల బేజారు

విశాలాంధ్ర-కనిగిరి : రకరకాల ద్విచక్ర వాహనాలతో యువత చేతిలో రైరై అంటూ ద్విచక్ర వాహనాలు దూసుకు పోతున్నాయి. ఆకాశమే హద్దుగా జన సమర్థము ఉన్న బహిరంగ ప్రదేశాల్లో హీరోల ఊహించుకొని అతివేగంగా ద్విచక్ర వాహనాలు నడపడంతో ప్రజలు బేజారెత్తి పోతున్నారు. యువత ద్విచక్ర వాహనాలను వంకలుగా తిప్పుతూ అతివేగంగా నడుపుతుండటంతో ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కనిగిరి పట్టణంలోని ఎమ్మెస్సార్ రోడ్, వైయస్సార్ రోడ్, పామూరు బస్టాండ్, ఒంగోలు బస్టాండ్, ఎంఎస్ఆర్ కాలేజ్, కొత్తపేట, నాజ్ సెంటర్, గార్ల పేట రోడ్డు కూడల్లో యువకులు ద్విచక్ర వాహనాలపై సైలెన్సర్ తో ధ్వనులు చేస్తూ మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతుండటంతో ఎక్కడ ఆ వాహనం వచ్చి తగులుతుందోనని... మహిళలు, వృద్ధులు, విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంకాలం సమయంలో కూడా విచ్చలవిడిగా యువత కాలేజీలు, సినిమా హాళ్లు, దేవాలయాలచోట ఉన్న ప్రాంతాల్లో మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతున్నారని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు. జన సమర్థం ఉన్న బజార్లలో ద్విచక్ర వాహనంపై అతివేగంతో వెళ్తున్న యువతను పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి ద్విచక్ర వాహనాలపై అతివేగంతో ధ్వనులు చేసుకుంటూ వెళ్తున్న యువత ఆట కట్టించాలని తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కనుల పండువగా భావదేవుని రథోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

రథోత్సవం విశేషంగా జరిగింది.

- నాయకుల ప్రత్యేక పూజలు

భావదేవుని రథోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి రమాదేవి దంపతులతో పాటు, పార్టీశ్రేణులు పాల్గొని పూజలు చేశారు. రథోత్సవంలో ముందుండి నడిపించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఉత్సవంలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. వేలాదిమంది భక్తుల నడుమ కన్నుల

పండుగగా జరిగిన రథోత్సవంలో పాల్గొని, రథంలాగి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఇనగలూరి మాల్యాద్రి, ఆట్లప్రసాదరెడ్డి, కోకి రాఘవరెడ్డి తెలుగు దేశం పార్టీ నాయకులు ఇనగంటి గాంధీ గొలపల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా బాపట్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గంటా అంజిబాబు భావన్నా రాయణస్వామి రథోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పోలీసులు పటిష్ట బందోబస్తు

బాపట్ల పట్ల తిరువాళ్ళ సందర్భంగా భావదేవుని రథోత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బాపట్ల డిఎస్పీ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. భావన్నారాయణ స్వామి దేవాలయం దగ్గర నుంచి సూర్యలంక రోడ్డులోని ఆంజనేయస్వామి దేవాలయం వరకు వాహనాలు అడ్డురాకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించారు. భక్తులు మాత్రమే కాలినడకన వేడుకలలో పాల్గొనే ఏర్పాటు చేశారు. రథం లాగే సమయంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఎప్పటి కప్పుడు సూచనలు చేస్తూ ఉత్సవాన్ని' కొనసాగించారు.

కాయ్ రాజా కాయ్

(మొదటిపేజీ తరువాయి)

వేస్తున్నారు. మరోపక్క మరోసారి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని వైకాపాకు చెందిన నేతలు కూడా బెట్టింగ్స్‌కు బాగా ముందుకొస్తున్నారు. తెలుగుదేశం, వైకాపా మధ్య ఎన్నికల సమరం హోరా హోరీగా సాగింది. గెలుపుపై ఇరు పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి తరపున పందాలు కాస్త ఎక్కువగా కాస్తున్నారు. తెలుగుదేశం ఈ దఫా రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వస్తుందని బెట్టింగ్‌లు పెడుతున్నారు. దీనికి తోడు పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ఎంత మెజార్టీతో గెలుస్తారనే దానిపై కూడా జిల్లాలో బెట్టింగ్స్ జరుగుతున్నాయి. ఇక జిల్లా విషయానికొస్తే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 నియోజకవర్గాల్లో పర్చూరు, అద్దంకి ఈ రెండు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఏకపక్షంగా ఉందని, అటు వైకాపా, టీడీపీకి చెందిన నాయకులు ఒక అండర్ స్టాండ్‌కు వచ్చారు. మిగిలిన దర్శి, గిద్దలూరు, సంతనూతలపాడు, కనిగిరి, ఒంగోలు, కొండెపి ఈ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ఎక్కువ మంది అంచనా వేస్తున్నారు. వీటిలో దర్శి నియోజకవర్గం మాత్రం తెలుగుదేశం నుంచి పోటీ చేసిన గొట్టిపాటి లక్ష్మి, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మధ్య పోటీ రసవత్తరంగా మారింది. ఈ నియోజకవర్గంలో అత్యధికంగా ఓటింగ్‌శాతం నమోదైంది. గెలుపుపై వైకాపా, టీడీపీ ఇద్దరు అభ్యర్థులు గెలుపుపై ధీమాగా ఉన్నారు. దీంతో దర్శి నియోజకవర్గ గెలుపోటములపైన పెద్ద ఎత్తున బెట్టింగ్ జరుగుతున్నాయి. మార్కాపురం, యర్రగొండ పాలెం ఈ రెండు నియోజకవర్గాల్లో వైకాపా విజయం సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. అయినప్పటికీ అక్కడ మెజార్టీతో పాటు ఎంపీ అభ్యర్థులు వైకాపాకు చెందిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి,టీడీపీకి చెందిన మాగుంట శ్రీనివాసరెడ్డి ఇరువురికి క్రాస్ ఓటింగ్ వలన వచ్చే మెజార్టీపైన పందాలు కడుతున్నట్లు సమాచారం. జిల్లా కేంద్రమైన ఒంగోలులో వైకాపా అభ్యర్థి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ మధ్య పందాల జోరు ఊపందుకుంది. బాలినేని గతంతో పోల్చుకుంటే ఈ దఫా ఎన్నికల్లో వంద కోట్లకు పైగా ఖర్చు పెట్టారు. ఓటుకు మూడు వేల నుంచి పలు రూపాల్లో తాయిలాలు ఓటర్లకు సమర్పించారు. అదే విధంగా దామచర్ల జనార్ధన్‌కు గత ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి, ఆయన మంచితనం, తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేయడం వలన జరిగే ప్రయోజనం తదితర అంశాలపై జనార్ధన్ గెలుస్తారని అంచనా వేస్తున్నారు. దీంతో వైసీపీ, టీడీపీ మధ్య పెద్ద ఎత్తున వందల కోట్లలో బెట్టింగ్స్ జరుగుతున్నాయి.

ఎంపీ అభ్యర్థుల విజయానికొస్తే టీడీపీ నుంచి పోటీ చేసిన మాగుంట శ్రీనివాసరెడ్డి, వైకాపా నుంచి పోటీ చేసిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలపై కూడా బెట్టింగ్స్ ఊపందుకున్నాయి. స్థానికంగా గుర్తింపు తెచ్చుకున్న మాగుంట శ్రీనివాసరెడ్డి మరోసారి ఎంపీగా విజయకేతనం ఎగురవేస్తారని తెలుగుదేశం పార్టీకి చెందిన ఎక్కువ మందితో పాటు ఉద్యోగులు, యువతీ యువకులు అంచనా వేస్తున్నారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కేవలం డబ్బుకే పరిమితం అయ్యారని, వైసీపీ పట్టున్న నియోజకవర్గాల్లో కూడా క్రాస్ ఓటింగ్ జరిగి మాగుంటకే ఎక్కువ ఓట్లు వచ్చే అవకాశం ఉన్నట్లు జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. దీంతో మాగుంట గెలుపుపై కోట్లలో బెట్టింగ్స్‌కు దిగుతున్నారు. మొత్తం మీద జిల్లాలో టీడీపీ కూటమి విజయంపైనే ఎక్కువ మంది బెట్టింగ్స్ పెట్టేందుకు ఎక్కువ మంది ముందుకొస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కొన్ని మండలాల్లో బూతుల వారీగా కూడా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. మొత్తం మీద 2024 ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతున్నాయనే దానిపై అందరిలోను టెన్షన్, ఆసక్తి నెలకొంది. ఇప్పటికే జిలా వ్యాప్తంగా 600 కోట్లకు పైగా బెట్టింగ్స్ జరిగినట్లు చర్చ జరుగుతుంది. ఏదేమైనా జూన్ 4వ తేది వరకు గెలుపోటములపై ఎదురు చూడక తప్పదు. అప్పటి వరకు అందరిలోను అదే టెన్షన్... టెన్షన్...

చెరువుల్ని చెరబట్టారు..

- కనిగిరిలో ఇష్టారాజ్యంగా ఆక్రమణలు
- యథేచ్ఛగా రియాల్టర్ల ఆక్రమణ..ఆనక ప్లాట్లు
- కూచించుకుపోతున్న చెరువులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలో చెరువులను వాగులను ఆక్రమణదారులు మింగేస్తున్నారు. పదుల సంఖ్యలో జలవనరులు కనుమరుగైపోతున్నాయి. ఒకప్పుడు సాగునీటి అవసరాలు తీర్చిన చెరువులు ఆక్రమణపాలై కనుమరుగు అవుతున్నాయి. చెరువు గట్లు కాలువలు తూములు పూడ్చి ప్లాట్లుగా మార్చి రియాల్టర్లు కోట్లల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జరిపారు. మరోపక్క గ్రానైట్ క్వారీల యజమానులు చెరువు వాగు వంకల్ని ఆక్రమణ చేసుకొని ఏదేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నారు. కనిగిరిలో కంభం రోడ్ లోని పెద్ద చెరువు, నాగుల చెరువులో వందల సంవత్సరాల క్రితం తవించబడిన పురాతనమైన చెరువులు. ఒకప్పుడు వర్షాలు సమృద్ధిగా పడినప్పుడు వాగులు, వంకల నుంచి నీరు చెరువులో చేరి సాగునీటికి మరియు భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండటంతో తాగునీటికి ఇబ్బంది ఉండేది కాదు. కానీ గత పదిహేళ్లుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపదుకోవటంతో వ్యాపారులు దురాశతో చెరువుల కుంటలను, వాగులను , వంకలను పూడ్చి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో వర్షాలు పడినప్పుడు వర్షపు నీరు చెరువుకు చేరే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో గత పది ఏళ్లుగా కనిగిరి పట్టణ ప్రజలు భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో బోర్లలో నీరు లేక తాగునీటికి వాడుకొన్నిటికి పలు ఇబ్బందులు పడుతున్నారు. కనిగిరి పెద్ద చెరువు సుమారు వందల ఎకరాల్లో విస్తీర్ణంలో ఉంది. అయితే గత పది ఏళ్లుగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువు పల్లెని ఆక్రమించుకోవడంతో పాటు చెరువులోని మట్టిని ఫ్లాట్లు చదును చేయటానికి తరలించడంతో చెరువు కుంచించుకు పోయింది. అదేవిధంగా గార్లపేట రోడ్డులోని నాగుల చెరువు కూడా ఇదే పరిస్థితి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, గ్రానైట్ వారియ వ్యాపారులు ఏదేచక చెరువు ప్రదేశాలను ఆక్రమించుకుంటున్న రెవెన్యూ అధికారులు మిన్నకుండిపోవడంతో ఈ పరిస్థితి ఉంది. ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి చెరువు కుంటలను ,వాగులను ,వంకలను ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు చేపట్టి వర్షపు నీరు చెరువులోకి చేరే విధంగా చొరవ చూపాలని కనిగిరి ప్రజలు కోరుతున్నారు.

నేరాలు నియంత్రించుటకే కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర-పీసీపల్లి : నేరాలు నియంత్రణ కోసమే కార్డన్ సర్చ్ నిర్వహించడం జరుగుతుందని కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ దాసరి వెంకటేశ్వరరావు తెలిపారు ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు మండలంలోని పోతవరం గ్రామంలో గురువారం కార్డన్ సర్చ్ నిర్వహించి ప్రతి ఇంటిని జల్లెడ పట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ముందు ఫలితాల తర్వాత ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు వాహన తనిఖీలను నిర్వహించి ఎలాంటి పత్రాలు లేని 09 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు సీజ్ చేసిన వాహనదారులు అనుమతి పత్రాలు చూపిస్తే వాహనాలు ఇస్తామని తెలిపారు. ఇంటి ఆవరణలో పెట్రోల్ డీజిల్ కర్రలు రాళ్లు తదితర మారణాయుధాలు ఉన్నాయేమోనని తనిఖీలు చేపట్టడం జరిగిందని మండల లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాలలో ముందస్తుగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు ఎవరైనా పోలీస్ ఉత్తర్వులను దిక్కరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ దాడులలో కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ దాసరి వెంకటేశ్వరరావు తో పాటు ఎస్సై త్యాగరాజు పీసీపల్లి ఎస్ఐ టి రమేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

నాగుల చెరువు ప్రవాహాన్ని అడ్డుకుంటే చర్యలు తప్పవు

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని నాగుల చెరువుకు వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకునే వారిపై చర్యలు తప్పవని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ హెచ్చరించారు. గురువారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని నాగుల చెరువు ప్రాంతాన్ని మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. నీటి ప్రవాహం రాకుండా నిలువరించే గ్రానైట్ క్వారీలు, రియల్ ఎస్టేట్ వెంచర్ల దారుల ఆక్రమణల వల్ల నాగుల చెరువుకు జరుగుతున్న నష్టాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగుల చెరువుకు నీటి ప్రవాహాన్ని రాకుండా చుట్టుపక్కల గ్రానైట్ క్వారీలు ఇష్టారితిన గ్రానైట్ వ్యర్థాల తోపాటు మట్టిని ఎక్కడికి అక్కడ అడ్డుగా వేయడం వల్ల కొండ ఎగువ ప్రాంతం నుండి వచ్చే వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ వ్యాపారాల కోసం ఆక్రమణలు చేపడుతూ ఉండడంతో నీటి ప్రవాహం నాగుల చెరువుకు వచ్చి చేరడం లేదన్నారు. కనిగిరి పట్టణంలో భూగర్భ జలాలు అడుగంటాయని, పెద్ద చెరువుతోపాటు కనిగిరి నాగుల చెరువుకు వర్షాలు వచ్చినప్పుడు నీరు వచ్చి చేరితేనే భూగర్భ జలమట్టం పెరిగి అందరికీ పుష్కలంగా బోర్ల ద్వారా నీరు అందే అవకాశం ఉంటుం దన్నారు. ఎక్కడికక్కడ ఆక్రమణల ద్వారా చెరువులకు నీరు చేరడం లేదన్నారు. ఈ విషయాన్ని సాక్షాలతో సహా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి నాగుల చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణలు తొలగింపజేసి, చెరువుకు నీరు వచ్చి చేరే విధంగా చర్యలు తీసుకోవడమే తమ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పెన్నా ఏడుకొండలు పసుపులేటి అరుణోదర్, చిన్ని గారికి కొండలు, షేక్ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

'శ్రీగౌతమి'లో డిగ్రీ కోర్సులకు అడ్మిషన్లు

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక శ్రీ గౌతమీ డిగ్రీ కళాశాలలో డిగ్రీ కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు ఏట నాని తెలిపారు. ఒంగోలుకు చెందిన ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం అనుసంధానంలో బిఏ (హిస్టరీ, ఎకనామిక్స్), బీకామ్ (కంప్యూటర్ అప్లికేషన్స్) కోర్సులు తమ కళాశాలలో ఉన్నాయని, రెగ్యులర్ మరియు ఓపెన్ ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు అడ్మిషన్ రిజిస్టర్ చేసుకోవాలన్నారు. వివరాలకు 8333905099 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఎస్పీ ఆదేశాల మేరకు కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర-గిద్దలూరు : ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని అర్బన్ కాలనీలో కార్డెన్ సెర్చ్ గిద్దలూరు అర్బన్ సిఐ సోమయ్య ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సోదాలలో సరైన ధ్రువ పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భముగా సీఐ వీర సోమయ్య మాట్లాడుతూ సరైన పత్రాలను పోలీస్ స్టేషన్‌లో చూపించి వారీ ద్విచక్ర వాహనాలను తీసుకుపోవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఎస్ఐ నాయుడు, ఏఎస్ఐ రంగయ్య మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం గ్రంథపాలకుడు పీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్, కథలు చెప్పడం, పెయింటింగ్ నేర్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయుడు టీవీ గురు స్వామి, 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న కారు

ముగ్గురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఆగి ఉన్న మోటార్ సైకిల్‌ను కారు ఢీ కొట్టి ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన చిన్నారికట్ల జంక్షన్ సమీపంలో కనిగిరి ఎన్ హెచ్ఐ ప్రధాన రహదారిపై గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ మాధవరావు తెలిపిన వివరాలు మేరకు మండలంలోని చింతగుంట్ల గ్రామానికి చెందిన చింతగుంట్లసాల్మన్, ఆయన కుమారుడు కిషోర్, బోడపాడు గ్రామానికి చెందిన బూదాల గురవయ్యలు, మోటార్ సైకిల్ పై కనిగిరి మండలంలోని ఓ గ్రామానికి పెండ్లి సంబంధం కోసం బయలుదేరారు. చిన్నారి కట్ల జంక్షన్ సమీపంలో మోటార్ బైక్ ను ఆపి మాట్లాడుచుండగా, కనిగిరి నుంచి వేగంగా వచ్చిన కారు ఆగి ఉన్న మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టింది. దీంతో మోటార్ సైకిల్ పై ఉన్న సాల్మన్ కిషోర్ గురవయ్యలకు కాళ్ళు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. సమీపంలో ఉన్నవారు 108 కు సమాచారం ఇవ్వగా, 108 సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని, క్షతగాత్రులను పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అక్కడ ప్రథమ చికిత్స నిర్వహిం చారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ మాధవరావు, సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

CHANGE OF NAME

I, **ABDUL KHADAR JEELANI (old name) S/o. ABDUL AZEEZ** resident of D.No.19-83, Near Bhattiprolu Majid, Bhattiprolu Village, Bhattiprolu Mandal, Bapatla District, Pin: 522256, Andhra Pradesh, India., Have changed my name as (New Name) **ABDUL KHADER JEELANI S/o. ABDUL AZEEZ.** Hereafter my name is known as **ABDUL KHADER JEELANI** for all purposes.

ప్రతి ఒక్కరూ వైద్య సేవలు పొందాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు వచ్చి ఫ్యామిలీ ఫిజిషియన్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి పి.మధు శంకర్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల నూజిలపల్లి గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 75 మందికి బీపీ, షుగర్ యూరిన్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మేర మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మధు శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే వ్యాధులు దరిచేరవని అన్నారు. వ్యాధులు సంభవించినపుడు వెంటనే వైద్య శాలలకు వచ్చి వైద్య సేవలు పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎస్‌కేయంయం సుభాని, హెల్త్ సూపర్వైజర్ ఏ అంజమ్మ, ఏఎన్ఎం శారద, గ్రామ సిహెచ్‌ఓ రాజేశ్వరి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : సార్వత్రిక ఎన్నికలు కౌంటింగ్ సందర్భంగా గొడవలకు దిగితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఫిరోజ్ ఫాతిమ హెచ్చరించారు. ఆమె గురువారం ముటుకుల, శతకోడుతో పాటు పలు గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. అభ్యర్థులు పార్టీల గెలుపు ఓటములపై, గొడవలకు దిగటం చేస్తే కేసులు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. కేసులలో ఇరుక్కొని యువత జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారుఒక్కసారి పోలీస్ కేసు నమోదు అయితే జీవితాంతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. గ్రామ పెద్దలు, అన్ని పార్టీ నాయకులు సంయమనం పాటించి గొడవలు లేకుండా చూసుకోవాలన్నారు. అనుమానం వచ్చిన చోట బైండోవర్ కేసులు నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు.

పంపిణీకి సిద్ధంగా పచ్చి రొట్టె విత్తనాలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల పరిధిలో పచ్చి రొట్టె విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి నిర్మలాదేవి తెలిపారు. ఆమె గురువారం మాట్లాడుతూ 50 శాతం రైతుపై పచ్చి రొట్టె విత్తనాలు జీలుగా, జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లుగా జనుము విత్తనాలు పూర్తి ఖరీదు కేజీ 88 రూపాయల కాగా అంటే 44 రైతులకు తెలిపారు కావాల్సిన రైతులు వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించాలని ఏవో తెలియజేశారు.

విద్యార్థులకు గ్రంథాలయంపై అవగాహన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన దోర్నాలోని విద్యార్థులు ప్రాథమిక వేసవి విజ్ఞాన శిబిరం క్లాసులను స్థానిక గ్రంథాలయంలో వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గురువారం డ్రాయింగ్‌పై శిక్షణ నిర్వహించారు. శిబిరంలో పిల్లలు ఎంతో ఉత్సాహంగా రోజురోజుకు విద్యార్థిని విద్యార్థుల సంఖ్య పెరగడం జరుగుతుంది. ఈ కార్యక్రమం అంతయు గ్రంథపాలకుడు డి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.

రైతులకు ఉచితంగా పండ్ల మొక్కలు

విశాలాంధ్ర-దొనకొండ: ఈ ఏడాది గ్రామాల్లో రైతులు సాగు చేసుకునేందుకు పండ్ల మొక్కలు ఉచితంగా అందిస్తున్నట్లు ఉపాధి ఏపీఓ తగరం దేవయ్య తెలిపారు. 5 ఎకరాలలోపు పొలం కలిగిన రైతులకు మామిడి, జామ, నేరేడు, పైనాపిల్, ఉసిరి మొక్కలను ఇస్తున్నట్లు చెప్పారు.

నేటి నుంచి భగీరథ పాలేటి గంగమ్మ తిరునాళ్లు

- భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు
- లక్షల్లో వస్తారని అంచనా
- అమల్లో ఎన్నికల కోడ్
- భారీ పోలీసు బందోబస్తు

విశాలాంధ్ర-పీసీపల్లి : పెద్దచెర్లోపల్లి మండలంలోని పెదఅలవలపాడు గ్రామపంచాయతీ పరిధిలో వెంగలాపురం గ్రామసమీపంలో పాలేరు నదిఒడ్డున వెలసిన ప్రముఖ ప్రసిద్ధిగాంచిన భగీరథ పాలేటి గంగమ్మ తల్లి తిరునాళ్లు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. శుక్రవారం అంకురార్పణ, శనివారం అలంకరణ, ఆదివారం ఉత్సవము, సోమవారం తిరునాళ్ళ, మంగళవారం పొంగళ్ళు నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని పెదఅలవలపాడు పంచాయతీ పరిధిలోని వెంగలాపురం గ్రామ సమీపంలో పాలేటినది ఒడ్డున వెలిసిన గంగమ్మ తల్లి భక్తుల పాలిట కొంగు బంగారంగా కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతోంది. శుక్రవారం నుండి గంగమ్మ తిరునాళ్ళు ప్రారంభం కానున్నాయి. ఏటా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. పాలేటి గంగమ్మ తిరునాళ్ళు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో భగీరథ గంగమ్మ తల్లి తిరునాళ్లకు వస్తారు. ఈ సంవత్సరం అంతకుమించిన సంఖ్యలో భక్తులు వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

ఆలయ చరిత్ర : పదమూడవ శతాబ్దానికి చెందిన పాలేటి గంగమ్మ యాదవులు కులదైవంగా పూజిస్తారు. కనిగిరి సీమలో ఏలిన కాటమరాజు తమ ఆరాధ్య దైవమైన శ్రీ కృష్ణుని పూజించేవాడు. కొంతకాలం తర్వాత గంగాభవాని ఎంతో ఆగ్రహించిన గంగమ్మ కాటమరాజు ప్రేమగా చూసుకునే ఆవును దాచి పెట్టింది. తన ప్రాణ సమానమైన ఆవు కనిపించకపోవడంతో మానసికంగా కుంగిపోతాడు. కాటమరాజు కలలో కనిపించిన గంగమ్మ తనను పూజించి ఆరాధిస్తే ఆవును ఇస్తానని చెప్పింది. దీంతో కాటమరాజు గంగమ్మ కొలువు నిర్వహించగా గర్భం నుండి ఆవు వెలుపలకు వస్తుంది. ఆ ప్రదేశంలో రాతిపై గంగా దేవిని ప్రతిష్టించి పూజించారు. 1236 ఏడాదిలో నది ఒడ్డున గంగమ్మ సన్నిధానంలో పంచలింగాల కొండ ఉత్తరం వైపున నెల్లూరు రాజు మనుమసిద్ధికి, కాటమరాజుకు భీకర యుద్ధం జరిగినట్లు చరిత్ర చెబుతుంది. ఈ సంగ్రామంలో మనుమసిద్ధి మంత్రి ఖడ్గతిక్కన యోధుడిగా చరిత్రలో నిలిచింది. అప్పటి నుండి ఆ ప్రాంతాన్ని ఎర్రగడ్డపాడుగా పిలుస్తున్నారు. నేటికీ రెవెన్యూ రికార్డుల్లో ఎర్రగడ్డ పాడుగా నమోదైఉంది. ఇంత ఘనమైన చరిత్ర ఉన్న పాలేటి గంగమ్మ తిరునాళ్లను కరోనా వైరస్ నేపథ్యంలో నిర్వహించకపోవడం బాధాకరమని ఆలయ నిర్వాహకులు చెబుతున్నారు.

అల్లినగరంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

- తెల్లవారుజాము నుంచి కొనసాగుతున్న సోదాలు
- సరైన పత్రాలు లేని 15 బైక్‌లు స్వాధీనం

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దాసరి ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం తెల్లవారుజామునుంచి మండలంలోని అల్లినగరంలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో హింసాత్మక సంఘటనల దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ వ్యవస్థ అప్రమత్తమైంది. ఈ క్రమంలో కొమరోలు మండలంలోని అల్లినగరంలో కార్డెన్ అండ్ సర్చ్ నిర్వహించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చారా? మారణాయుధాలు ఏమైనా వున్నయా ఆ నేపథ్యంలో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ సోదాలలో ప్రస్తుతానికి సరైన పత్రాలు లేని 15 బైకులను స్వాదినం చేసుకున్నట్లు దాసరి. ప్రసాద్ తెలిపారు. ఈ సోదాలు ఇంకా కొనసాగుతాయని శాంతి, భద్రతల పట్ల ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. ఈ సోదాలలో కొమరోలు, రాచర్ల ఎస్సైలు మధు సుదన్ రావు పాల్గొన్నారు.

అదిరిపోయిన పోలీస్ మాబ్ ఆపరేషన్

- ఆసక్తిగా తిలకించిన ప్రజలు
- రౌడీమూకలకు పోలీసుల స్ట్రాంగ్ వార్నింగ్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు గురువారం పోలీసులు మాబ్ ఆపరేషన్ నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియలో ఏమైనా అవాంఛనీయ సంఘటన జరిగితే పోలీసుల రియాక్షన్ ఏవిధంగా ఉంటుందో ప్రజలకు కళ్ళకు కట్టినట్లు చూపించారు. పోలింగ్ అనంతరం ఉన్న ప్రశాంత వాతావరణాన్నే కౌంటింగ్ సమయంలో కూడా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు, అలాగే ఎన్నికల అనంతరం ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహించకూడదని రాజకీయ నాయకులకు, ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎమ్ఎస్ఎస్ అశోక్ బాబు, డీఎస్పీ బాల సుందర్ రావు, సీఐ రాములు నాయక్, ఎస్సై సుదర్శన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సేవకు చిరునామా వేటపాలెం రోటరీ క్లబ్

విశాలాంధ్ర - వేటపాలెం : వేటపాలెంలోని రోటరీ క్లబ్‌కు సుదీర్ఘమైన చరిత్ర అని 1985లో ఈ క్లబ్ ప్రారంభించబడి అందరి మన్ననలు పొందిందని రోటరీ వ్యవస్థాపక అధ్యక్షులు, నిరత అన్నదాత గొల్లపూడి సీతారాం అన్నా రు.నాటి నుండి నేటి వరకు వారు సభ్యులుగా కొనసాగుతూ క్లబ్బు ఎదుగుదలకు ఎంతో కృషి చేసి 23-24 సంవత్సరానికి అధ్యక్షులుగా చేసిన మోహన్ రావు,కార్యదర్శిగా ఏవి సురేష్ బాబు,కోశాధికారిగా టి.కోటేశ్వ రరావు బాధ్యతలు స్వీకరించారు. సామాజిక కార్యక్రమాలు చేయటం సంతోషించదగ్గ విషయమన్నారు. మిగిలిన సభ్యులు సేవా కార్యక్రమాలకు చేత నందిస్తూ క్రియాశీలకంగా వ్యవహరించారని, ప్రధానంగా వేటపాలెం రోటరీ క్లబ్ సంవత్సర కాలం పాటు జాండ్రపేట శివాలయంలో మంగళ,శనివారం అన్నదాన కార్యక్రమాన్ని స్పాన్సర్ చేయడం జరిగింది.సంతోష దించదగ్గ విషయం అన్నారు.

నాలుగు లక్షల రూపాయలతో సభ్యుల సహకా రంతో ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడం జరిగిందని,క్లబ్బు చరిత్రలో అన్నదాన కార్యక్రమం సువర్ణ అక్షరాలతో లిఖించపడగినది. వంద రోజులపాటు ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తి చేయడం విశేషమన్నారు. సీనియర్ సభ్యులు కొత్త శ్రీనివాసరావు(వాసు) మిగిలిన సభ్యుల సహకారంతో మెగా ఐ క్యాంపు నిర్వహించడం జరిగిందని, 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 90 మందికి శంకర్ నేత్రాలయం వారి ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు చేయించడం రోటరీ క్లబ్‌కు గర్వకారణమఅన్నారు.క్లబ్ సభ్యులు తక్కువైనా సేవా కార్యక్రమాలు ఎక్కువ చేసి ప్రజల అభిమానాన్ని పొందటం వేటపాలెం రోటరీ క్లబ్ ప్రత్యేకత అన్నారు.

మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ అన్నదానం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని శ్రీ సుందర వల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి 1431వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు నుండి భావదేవుడి బ్రహ్మోత్సవాలలో అన్నదానం చేస్తున్నామని తెలిపారు. మా కుటుంబం నుండి నేనే కాకుండా నా పిల్లలు కూడా ఈ కార్యక్రమం కొనసాగిస్తారని ఆయన చెప్పారు.అనంతరం రథోత్సవం కార్యక్రమంలో భక్తులతో కలసి పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర - వేటపాలెం : మండలం పరిధిలోని పందిళ్ళపల్లి 216 జాతీయరహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది.ఎదురు ఎదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొనడంతో అదుపు తప్పి ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఓ కారులో ప్రయాణిస్తున్న కనిగిరికి చెందిన శిరీష (28) సంఘటనా స్థలంలోనే మృతి చెందింది.రెండు కార్లలో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్రగాయాలు అయ్యాయి.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.చీరాల నుండి తెనాలి వెళ్ళుతున్న కారును బాపట్ల నుండి కనిగిరి వెళుతున్న కారు ఢీ కొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని వేటపాలెం ఎస్సై జి.సురేష్ తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడాకారునికి ఆర్థిక సాయం అందచేత

విశాలాంధ్ర - వేటపాలెం : పారా ఒలింపిక్స్ వరల్డ్ వాలీబాల్ పోటీలకు ఇండియా తరపున ఆడుతున్న పిచ్చుక నాగరాజుకు వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ రాష్ట్ర కన్వీనర్,దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర మాట్లాడుతూ వాలీబాల్ క్రీడాకారుడు నాగరాజు ఆర్థిక సహాయం కోసం సంప్రదించగా ఈ విషయాన్ని ఫౌండర్ చైర్మన్ అంజన్ కర్నాటి, ఫౌండర్ రమేష్ మునుకుంట్ల దృష్టికి తీసుకెళ్లి చేనేత బిడ్డ ఉన్నతస్థాయికి దోహదపడాలని సదుద్దేశంతో ఆర్థిక సహకారం అందజేశామన్నారు. నాగరాజు మాట్లాడుతూ ఆర్థిక సహాయం గురించి కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర దృష్టికి తీసుకెళ్లిన వెంటనే వరల్డ్ రివర్స్ ఆర్గనైజేషన్ వారు వాళ్లతో మాట్లాడి లక్షా రూపాయలు సహాయం చేయటం నా అదృష్టమని,వారికి సహృదయంతో కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్ర చేనేత జన సమైక్య అధ్యక్షులు దేవన వీర నాగేశ్వర రావు,వావిలాల దాశరథి, గుత్తి మోహనరావు, పృథ్వి నాగేశ్వరరావు,బీరక సురేష్,పన్నెం సుబ్రహ్మణ్యం,చింతా ప్రభాకర్, పన్నెం సుబ్బా రావు,చింతం గంగాధర్,పృథ్వి నాగరాజు, యశ్వంతరావు, హరీష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో 23వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు మంగళ వారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఐఐటి డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్‌సిసి నిర్వహించిన గౌరవ వందనాన్ని అయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన 2020 అడ్మిటెడ్ బ్యాచ్ కి గ్రాడ్యుయేట్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పటేల్ మాట్లాడుతూ విద్యార్థులు స్కిల్స్, సామర్థ్యం మరియు పోటీ తత్వం కలిగి ఉంటే ఉన్నత శిఖరాలు అధిరోహించ వచ్చు అని అన్నారు. విద్యార్థికి జాబ్ అనేది షార్ట్ టర్మ్ అని, కెరీర్ అనేది లాంగ్ టర్మ్ అని అన్నారు. ముఖ్యంగా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, ప్రతి ప్రశ్నకు జవాబు ఆలోచన ద్వారా సమాధానం కనుగొనాలని పిలుపునిచ్చారు. ఆటిట్యూడ్, బిహేవియర్ మరియు క్లారిటీ అండ్ కమ్యూనికేషన్ వంటి సుగుణాలను కలిగి ఉంటే జీవితం లో రాణించ వచ్చు అన్నారు..ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ రాజబాబు, డీన్ అకడమిక్స్ డాక్టర్ ఎం.మస్తానయ్య తో పాటు వివిధ విభాగాధిపతులు, అకడమిక్ కౌన్సిల్ పాల్గొన్నారు.

ఘనంగా వేణుగోపాల స్వామి వార్షిక కళ్యాణం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని అనంతవరం గ్రామంలో వేణుగోపాలస్వామి దేవస్థానం నందు వైశాఖ శుక్ల చతుర్దశి వార్షిక కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అర్చకులు నారాయణ వెంకట సందీప్ దీక్షిత్,అర్చకులు నారాయణ శ్రీనివాసాచార్యులు,దీవి హనుమాన్ ప్రసాద్,వి.వి.హెచ్.వి ప్రసాద్ అర్చక నిర్వహణలో శ్రీ స్వామివార్ల విశేష అర్చనలు కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.దేవదాయ ధర్మాదాయ శాఖ ఈవో నాగయ్య ఆధ్వర్యంలో స్వామివారికి కళ్యాణ వస్త్రములు తలంబ్రాలు సమర్పించారు.కళ్యాణ క్రతువులు కూర్చున్న గ్రామంలోని దంపతులు భక్తులుశ్రీ స్వామివార్లకు తలంబ్రాలు పోయేగా భక్తి ప్రపత్తులతో ఆలయ ఉత్సవం నిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాద పంపిణీ చేశారు. ఆలయాలను విద్యుత్ పార్లతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.కార్యక్రమంలో గ్రామంలోనూ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణము తిలకించారు.

శ్రీ షిర్డీ సాయిబాబా77వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని ఇసుకపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా 77వ వార్షికోత్సవ ఉత్సవం దర్బంగా సాయిబాబా విగ్రహాన్ని ట్రాక్టర్ పై రేపల్లె పురవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు.బాబా గుడి శిథిలావస్థకు చేరటంతో ఆ గుడిని, నేలమట్టం చేసి ఆ గుడి స్థానములో నూతన గుడికి శంకుస్థావన చేసి నిర్మాణ పనులు జరుగుతూ ఉన్నాయి.నిర్మాణ పనులకు భక్తుల వద్ద నుండి పాలకమండలి సభ్యులు విరాళాలను స్వీకరిస్తున్నారు. భక్తులు గుడి నిర్మాణ పనులకు వస్తు రూపంలో నైనా,నగదు రూపంలో నైనా తమ విరాళాలను స్వామివారికి అర్పించి గుడి నిర్మాణ పనులకు సహకరించవలసిందిగా శ్రీ షిరిడి సాయి బాబా పాలకమండలి సభ్యులు పట్టణ ప్రజలకు, భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వైభవంగా లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం

విశాలాంధ్ర - వేటపాలెం : శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం పసుపు కుంకుమ,బళ్ళు కార్యక్ర మం అత్యంత వైభవంగా రామన్నపేట గ్రామంలో ఉన్న దేవ స్థానంలో భక్తులు సహకారంతో ఘనంగా గురువారం జరిగింది. శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కళ్యాణము పెండ్లి కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు పృథ్వి చెంచు సుబ్బారావు ధర్మపత్ని నాగవేణి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ ధర్మపత్ని సుజాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తిరుపతమ్మ తల్లికి గోపయ్య స్వామికి పట్టు వస్త్రాలు బహూకరించారు.

కార్యక్రమంలో వేటపాలెం జడ్పీటీసీ బండ్ల తిరుమలా దేవి,బండ్ల బాబు గుమ్మడి సుశీల,మాజీ ఎంపీటీసీ మెంబర్స్ పేరిసెట్ల పద్మజ, పిచ్చుక సునీత, సజ్జ రాజ్యలక్ష్మి, ఆలయ కమిటీ మెంబర్స్ బండ్ల సురేంద్రబాబు,బండ్ల ఉమామహేశ్వరరావు,దేవన కిషోర్, బోనసల సురేష్, బట్ట సురేంద్ర, కర్ణ కుమార్ స్వామి,ఉమ్మడి భద్రయ్య, మనసుల సోమశేఖర రావు,ములసల వెంకటేశ్వర్లు,మాచర్ల బాల బ్రహ్మం, బులసల లవ్ కుమార్, ఎల్లమందేశ్వరరావు,తులసి బాబు,బోలసల రామ లక్ష్మి,విజయ పర్వత రెడ్డి, రేణుక మాధవి, ప్రసన్నలక్ష్మిలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి దివ్య రథోత్సవం

విశాలాంధ్ర - బాపట్ల : సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భవనారాయణ స్వామివారి 1431వ సంవత్సరసాలకట్ల నవాహినిక బ్రహ్మోత్సవములు 8వ రోజున గురువారం శ్రీవారి కళ్యాణం ఉదయం 4 గంటలకు ప్రారంభమై 7 గంటల వరకు రంగ రంగ వైభవంగా జరిగింది.రాజ్యలక్ష్మి తాయారు పుట్టింటి వారైనా కొండపాటూరు గ్రామానికి చెందిన అప్పారావు సీతామహాలక్ష్మి,అప్పాజీ సరోజ దంపతులు పుట్టింటి మర్యాదగా తలంబ్రాలు,మెట్టెలు, మంగళ సూత్రాలు అమ్మవారికి సమర్పించి కన్యాదానం చేశారు.శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు గ్రామస్తులు 18 మంది ఉభయ దాతలుగా కూర్చుని స్వామివారికి కన్యాదానం చేశారు.కల్యాణాంత్రము స్వామివారి గరుడసేవ జరిగింది.సాయంత్రం 4 గంటలకు రథాంగ హెూమము,వాసు హెూమములు తర్వాత స్వామివారు దేవేరులతో కలిసి రథోత్సవముతో భక్తులకు దర్శనమిచ్చారు.అశేష భక్తులు స్వామివారిని దర్శించుకుని,స్వామివారి అనుగ్రహము పొందినారు.ఈ కార్యక్రమంలో ఆగ ప్రవర శ్రీమన్ నల్లూరి పాంచ్ జన్యా చార్యులు,విజయ సారథి, వీరరాఘవ స్వామి,సమీర్ కుమార్,ఈవో దీవి.వెంకటేశ్వర్లు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నూకాలమ్మ జాతర

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఆరేపల్లి పంచాయతీలోని నూకాలమ్మ అమ్మవారి జాతర మహెూత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి పసుపు కుంకుమ సారే సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.పంచాయతీ పరిధిలోని వాకావారిపాలెం, ఊసవారి పాలెం దోమవారిపాలెం,పుట్టావారి పాలెంకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పొంగళ్ళు సమర్పించారు.ఎన్నికల నిబంధన కావడంతో ప్రభలకు సాంస్కృతి కార్యక్రమాలకు అనుమతి లేకపోవడంతో తిరునాళ్లలో భక్తుల హడావుడి కనిపించలేదు. వచ్చిన భక్తులు వచ్చినట్లే అమ్మవారిని దర్శించుకుని తమ గ్రామాలకు పయనమయ్యారు.

వైభవంగా స్వామివార్ల కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని చెరుకూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ త్రివిక్రమ,అగస్తీశ్వర స్వామి వారి కళ్యాణ మహెూత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగినది.భక్తులు అధికంగా పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.భక్తులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.భాజా భజంత్రీలతో బాణాసంచ కాలుస్తూ గ్రామంలో స్వామివారి గ్రామం ఉత్సవం వైభవంగా జరిగింది.భక్తులు పాల్గొన్నారు.

వెలిగండ్లను కరువు మండలంగా ప్రకటన

విశాలాంధ్ర-వెలిగండ్ల : 2023-24 రబీ సీజన్‌లో మండలంలో వర్ష పాతం తక్కువగా నమోదైనందున వెలిగండ్లను కరువు మండలంగా ప్రకటించడం జరిగిందని వ్యవసాయ సంచాలకులు ఇవి రమణ తెలిపారు. గురువారం మండలంలోని హుస్సేన్‌పురం ఆర్ బి కె నందు సమీక్ష సమావేశం వ్యవసాయ అధికారి రంగా కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కరువు పరిస్థితుల దృష్ట్యా రైతుల ఆధార్ కార్డులు బ్యాంక్ అకౌంట్‌లు తీసుకుని క్షేత్రస్థాయి ఉద్యోగులు సామాజిక తనిఖీ నిమిత్తం నోటీస్ బోర్డ్ నందు ఉంచవలెనని సూచించారు. రబి సీజన్లో ఈక్రాఫ్ చేయించుకున్న వారి వివరాలు మాత్రమే పొందుపరచాలని తెలిపారు. రైతులు గ్రామాలలోని వివిఏలకు సహకరించి తగిన ధృవపత్రాలను సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేర నియంత్రణే లక్ష్యంగా కార్డెన్ సెర్చ్

సీఐ మల్లికార్జున

విశాలాంధ్ర-తర్లుపాడు : రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తలెత్తున సమస్యాత్మక గ్రామాలలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీల ఉత్తర్వుల మేరకు పొదిలి సిఐ మల్లికార్జున ఆధ్వర్యంలో ఆయా సర్కిల్ పరిధిలోని సిబ్బందితో తర్లుపాడు మండలంలోని బుడ్డపల్లి గ్రామంలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థలో ఎన్నికలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ఈ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రభుత్వం అనేక విధాలుగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగింద న్నారు. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో కొంత మంది అరాచక శక్తులు గొడవలు సృష్టించి ఎన్నికలకు అంతరాయం కలిగించడం జరిగిందన్నారు. దీంతో నేర నియంత్రనే లక్ష్యంగా భావించి నేరస్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు . జూన్ 4వ తేదీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని కొందరు అరాచక శక్తులు అవాంఛ నీయ సంఘటనలకు పాల్పడకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా సమస్యాత్మకమైన గ్రామాల్లోకార్డెన్ సెర్చ్ కార్య క్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామాల్లోబైండోవర్ కేసులో ఉన్నవారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు గురికాకూడదు అన్నారు. అలా పాల్పడిన వారి పై జిరిమానా విధించడంతోపాటు రౌడీ షీటర్లుగా కేసు నమోదు చేస్తారన్నారు. గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులు ఎలాంటి ఆధారాలు లేకుండా బైకులపై సంచరిస్తూ, హింసలకు పాల్పడే వస్తువులు వారి వద్ద ఉన్న ట్లయితే వారిని ముందుగానే గుర్తించి అదుపులోనికి తీసుకోవడం జరుగుతుందన్నారు. హింసలకు ప్రేరేపించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని గమనించి నట్లయితే వారిపై వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియపరచినట్లయితే వారిని ముందుగానే అదుపులోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాంటి వారిపై పోలీసులకు సమాచారం ఇచ్చిన వారి పేరు, వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంద న్నారు. లేనియెడల 100, 112లకు డయల్ చేసిన యెడల వారిని అదుపులోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాల్లో ప్రజలు శాంతియుతంగా ప్రశాంతమైన వాతావరణంలో సుఖశాంతులతో స్నేహ పూర్వకంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తర్లుపాడు మండల ఎస్సై వేముల సుధాకర్, ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రమేష్ బాబు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ముగిసిన ఫస్ట్ టీ 20-20 యాక్షన్ లీగ్ క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఈ నెల 20 నుంచి23 తేదీలలో సిఎస్ఆర్ శర్మ కాలేజీ క్రికెట్ మైదానంలో అంగరంగ వైభవంగా క్రికెట్ పోటీలు జరిగాయి. స్థానిక సిఎస్ఆర్ శర్మకాలేజీ క్రికెట్ స్టేడియంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్నటువంటి యాక్షన్ లీగ్ 20-20 క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ 2024. విన్నర్స్‌గా బి.ఎం.టి రైడర్స్ జట్టు. రన్నర్‌గా శుభం వారియర్స్ జట్టు విజేతలుగా నిలబడ్డాయి. 9 ఎ సైడ్ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజర్ షేక్ హఫీజ్ ఆధ్వర్యంలో జరిగింది. సిఎస్ఆర్ శర్మ క్రికెట్ గ్రౌండ్ నందు విజేతలకు బహుమతులు సభలో ముఖ్య అతిథులుగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు. హైకోర్టు న్యాయవాది మన్నం సుధీర్ కుమార్ ప్రకాశం జిల్లా హ్యాండ్ బాల్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు, బిఎంటి ఆటోమొబైల్ మేనేజర్ వెంకటేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ మాదాసు వినోద్ తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు చేశారు. చిక్కాల కిరణ్ కుమార్, అశోక్, రందీప్ తదితరులు పాల్గొన్నారు.

విచ్చల విడిగా బెల్ట్ షాపులు

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా బెల్ట్ షాపులు విరజుల్లుచున్నాయి.మండల పరిధిలోని నాయనపల్లి సమీపంలో పోలేరమ్మ గుడి దగ్గర దాదాపుగా 10 బెల్ట్ షాపులు,వేటపాలెం రైల్వే స్టేషన్ వద్ద ఐదు షాపులు,దేశాయిపేటలో 5 షాపులు మెయిన్ రోడ్డుకు సమీపంలోనే యదేచ్ఛగా నడుపుతున్నారు. బహిర్గతంగా మద్యం అమ్ముతున్న కానీ అధికారులు నిమ్మకు నీరేత్తుతున్నట్లువ్యవహరిస్తున్నరని ప్రజలు ఆరోపిస్తున్నారు.వేటపాలెం మండల పరిధిలోని నాలుగు మద్యం షాపులు ఉండగా,మద్యం షాపులలో లేని బ్రాండ్లు బెల్ట్ షాపులలో దొరకటం గమనార్హం.150 రూపాయలు గల ఒక్కోక మద్యం బాటిల్ ను బెల్ట్ షాపులలో 250 రూపాయలకు అమ్ముతూ మద్యం ప్రియుల రక్తం పిలుస్తున్నా కానీ కళ్ళు లేని కబోధలుగా అధికారులు వ్యవహ రిస్తున్న తీరు వారి అవినీతికి అద్దం పడుతుందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.మద్యం బెల్ట్ షాపులలో బహిర్గతంగా అమ్ముతున్నా కానీ సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరు హాస్యాస్పదంగా ఉందని స్థానిక ప్రజ లు అంటున్నారు.వేటపాలెం రైల్వే స్టేషన్ వద్ద నాలుగు బెల్ట్ షాపులు నడుస్తుండగా, నాయినపల్లి పోలేరమ్మ గుడి ఏరియాలో 10,దేశాయిపేటలో ఐదు బెల్ట్ షాపులు నడుస్తుండగా అవేమి అధికారులకు ఎందుకు కనబడడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అన్నీ తెలిసిన అధికారులు దాడులు చేయకపోవడం ప్రశ్నార్థకంగా మారుతుంది.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్ట్ షాపులకు మద్యం ఎక్కడ నుండి వస్తుంది ఎవరు మద్యం ఇస్తున్నారు అన్న కోణంలో విచారణ జరపాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

ఎక్సైజ్ సీఐ కర్ణ వివరణ : నేను చీరాల వచ్చిన నాలుగు నెలలలోనే 218 చార్జిబుల్ కేసులు నమోదు చేశామని,108 మందిని బైండోవర్ చేశామని,ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ కర్ణ వివరించారు. ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే 9494922791 కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

విజయ గణపతి స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రంలోని శ్రీ విజయ గణపతి స్వామివారి దేవస్థాన ప్రథమ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి గణపతి పూజ, ప్రధాన కలశ స్థాపన, క్షీరాభిషేకం, విజయ గణపతి స్వామి వారి కళ్యాణాన్ని రంగ రంగ వైభోగంగ నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాలు చేపట్టారు. గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రైవేట్ ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా రిజిస్టర్ చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ (డీఎంహెచ్ఓ) డాక్టర్ కె. విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దంత వైద్యశాలలు, స్కా నింగ్ సెంటర్లు, సరోగసీ సెంటర్లు, సంతాన సాఫల్య కేంద్రాలు తప్ప నిసరిగా రిజిస్టర్ చేయించుకో వాలని ఆదేశించారు. రిజిస్టర్ చేయించుకున్న వారు నిర్ణీత సమయంలో రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు.

ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు

- కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఓట్ల లెక్కింపునకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. ఈ దిశగా చేస్తున్న ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీ.ఈ.ఓ) ముఖేష్ కుమార్ మీనా గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్ట్రాంగ్ రూములకు కల్పించిన భద్రత, ఓట్ల లెక్కింపు రోజున భద్రత సిబ్బంది మోహరింపు, లెక్కింపునకు అవసరమైన టేబుల్స్ ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కౌంటింగ్ కోసం తీసుకుంటున్న చర్యలపై ఆయన ఆరా తీశారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ దినేష్ కుమార్ ఇందులో పాల్గొన్నారు. జిల్లాలోని పరిస్థితిని ఈ సందర్భంగా సీఈఓకు వివరించారు. జిల్లాలోని ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపునకు 14 టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామని, అదేవిధంగా ఒంగోలు లోక్ సభ నియోజకవర్గ ఓట్ల లెక్కింపునకు కూడా ప్రతి సెగ్మెంట్‌కు 14 టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు సంబంధించి ఒంగోలు నియోజకవర్గానికి 7 టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామని, ఇతర అసెంబ్లీ నియోజకవర్గాలకు ఐదు చొప్పున టేబుల్స్ వేస్తున్నామని చెప్పారు. లోక్ సభ నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు ఒకే హాలులో 40 టేబుల్స్ వేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఫలితాలను ఎప్పటికప్పుడు ఎన్కోర్ వెబ్ అప్లికేషన్‌లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఈ నెల 22వ తేదీన రాండమైజేషన్ నిర్వహించామని, జూన్ మూడో తేదీన రెండో విడత రాండమైజేషన్ నిర్వహిస్తామని, కౌంటింగ్ రోజున నాలుగో తేదీన మూడో విడత రాండమైజేషన్ నిర్వహించి వారు విధులు నిర్వహించే గదులను కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు.

జిల్లాకు అదనంగా కేటాయించిన అబ్జర్వర్లతో ఈ మొత్తం ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను సమన్వయం చేసుకున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ ఆర్. శ్రీలత, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘించి.. రోడ్డు నిర్మాణ పనులు...

- ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన సర్పంచ్

- పంచాయతీ తీర్మానం లేకుండానే రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-టంగుటూరు : రాష్ట్రమంతటా ఎన్నికల ఫలితాల కోసం ఉత్కంఠంగా వేచి చూస్తున్న తరుణంలో రేపటికి రెడ్డి ఎవరో రాజు ఎవరో అని ప్రభుత్వం మారే లోపల పంచాయితీలో ఉన్న నిధులతో తమ జేబులు నింపుకోవాలని, కోడ్ అమలులో ఉన్నప్పటికీ పంచాయతీ తీర్మానం లేకుండానే పనులను చేపట్టిన వైనం అనంతవరం పంచాయితీలో వెలుగు చూసింది. ఈ తతంగం అంతా పంచాయతీరాజ్ శాఖ కనుసన్నల్లోనే జరుగుతుందని అనంతవరం గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. టంగుటూరు మండలం అనంతవరం గ్రామంలో రెండు రోడ్డులకు నిర్మాణ పనులకు గుట్టు చప్పుడు కాకుండా ఒడికట్టారు. అర్ధరాత్రి సమయంలో టిప్పర్లతో క్వారీ డస్టు తరలించి రోడ్డుపై ఉండడంతో ఉదయాన్నే గ్రామస్తులు చూసి అవాక్కయ్యారు. అంతటితో ఆగకుండా ట్రాక్టర్లతో క్వారీ డస్టును చదును చేయడం మొదలుపెట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఇప్పటికిప్పుడు రోడ్డు నిర్మాణ పనులను ఎలా చేపడతారు అని గ్రామ ఉపసర్పంచ్ కస్తుర్తి భాస్కర్ పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికార పార్టీకి చెందిన అనంతవరం సర్పంచ్, పంచాయ తీరాజ్ అధికారులకు గతంలో అనుమతి లభించిన పనులనే ఇప్పుడు చేపడుతున్నామని తెలిపారు, దీంతో పంచాయతీరాజ్ శాఖ ఏఈ ఎన్నికల కోడ్ కు ముందు అనుమతి ఉన్న పనులనే ఇప్పుడు చేపడుతున్నారని ఉప సర్పంచ్ భాస్కర్ కు బదులిచ్చారు. పంచాయతీ తీర్మానం లేకుండా ఉప సర్పంచ్ నైన నాకు తెలియకుండా ఈ పనులకు ఎప్పుడు అనుమతి లబించిందో చెప్పాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఉపసర్పంచి భాస్కర్ ప్రశ్నించారు. అధికార పార్టీకి చెందిన సర్పంచ్ కావడంతో పంచాయతీరాజ్ శాఖ ఏఈ చేసేది ఏమీ లేక పై అధికారులకు ఫిర్యాదు చేసి పనులను నిలిపివేస్తామని ఉపసర్పంచ్ భాస్కర్ కు తెలిపారు. ఈ సందర్భంగా అనంతవరం ఉపసర్పంచ్ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు ఓటమి భయంతో పంచాయితీ నిధులతో తమ జేబులు నింపుకోవాలని ఆఘమేఘాలమీద తీర్మానం లేకుండానే పనులు చేస్తున్నారు.అధికారపార్టీవారు కోడ్ అమలులో ఉండగా కొత్త పనులు చెపట్టు బిల్లులు చేసుకుంటున్నారు, దానికి ప్రభుత్వాలు వంత పాడటం సిగ్గుచేటని ఆరోపించారు.

మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-మంగళగిరి: మున్సిపల్ కార్మికులు ఎదుర్కొ ంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సి పల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్‌యూనియన్ మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థకమిటీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. పెండింగ్ లో ఉన్న జీతాలను చెల్లించాలని, సమ్మె కాలపు ఒప్పంద లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా కార్యక్రమం జరిగింది. క్లాప్ ఆటో డ్రైవర్లకు వేతనాలు వెంటనే చెల్లించాలని కార్మికులు డిమా ండ్ చేశారు. అనేక పర్యాయములువినతిపత్రం అందజేసి నప్పటికీ అధికారులు సమస్యలను పరిష్కరించ లేదని సీఐటీయూ నాయకులు ఎస్ ఎస్ చంగయ్య విమర్శించారు. వెంటనే వారి సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమ ంలో సీఐటీయూ నాయకులు వై కమలాకర్, మున్సిపల్ యూనియన్ నాయకులు సీహెచ్. శివపార్వతి, ఎం.నరసిం హారావు, సి.స్వామి, వి.అరుణ, ఎం.తిరుపతమ్మ, పి.వెంకటేశ్వర్లు, వై.దుర్గారావు పాల్గొ న్నారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్‌కు వినతిపత్రం చేశారు.

కూటమి గెలుపు కోసం సాగర్ పాదయాత్ర

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో కూటమి గెలుకోసం తెలుగు దేశం నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర సాగర్ లోని సాగర్ మాత దేవాలయం వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పి ముసలయ్య అతని బృందం తెలిపారు. రాష్ట్రంలో కూటమి గెలిచి అధికారం చేపట్టాలనే ధృఢ సంకల్పంతో ఈ పాదయాత్ర చేస్తున్నామన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, వై పాలెంలో గూడూరి ఏరీక్షన్ బాబు ఎమ్మెల్యేగా గెలవాలని వారు కోరు కుంటున్నారు. ఈ పాదయాత్ర కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వలరాజు ఈపాదయాత్రను సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు భంగం కల్గిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-పొన్నలూరు : నేరాలు నియంత్రణ కోసమే కార్డన్ సర్చ్ గురువారం నిర్వహించారు ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు మండలంలోని కే అగ్రహారం గ్రామంలో కార్డన్ సర్చ్ నిర్వహించి ప్రతి ఇంటిని జల్లెడ పట్టారు. ఈ సందర్భంగా సిఐ పాండురంగారావు మాట్లాడుతూ జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ముందు ఫలితాల తర్వాత ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాహన తనిఖీలను నిర్వహించి ఎలాంటి పత్రాలు లేని 21వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు సీజ్ చేసిన వాహనదారులు అనుమతి పత్రాలు చూపిస్తే వాహనాలు ఇస్తామని తెలిపారు. ఇంటి ఆవరణంలో పెట్రోల్ డీజిల్ కర్రలు రాళ్లు తదితర మారణాయుధాలు ఉన్నాయేమోనని తనిఖీలు చేపట్టడం జరిగిందని మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాలలో ముందస్తుగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు ఎవరైనా పోలీస్ ఉత్తర్వులను దిక్కరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు ఎస్సై ఎంవి రాజేష్ కొండేపి ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాభారతి నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-టంగుటూరు : ప్రకాశం జిల్లా క్రీడాభారతి నూతన కార్యవర్గం ఎన్నిక కార్యక్రమం టంగుటూరులో నిర్వహించారు. ప్రెసిడెంట్ పత్తిపాటి విజయ్ కుమార్ ఎల్ వెంకట్రావును ఎన్నుకున్నారు. టి రామ్మూర్తి పి సురేష్ అమృత రాజు వైస్ ప్రెసిడెంట్‌ను ఎన్నుకున్నారు. జనరల్ సెక్రెటరీ లావణ్య, జాయింట్ సెక్రెటరీ గంగయ్య తిరుమల శెట్టి రవికుమార్ కురిచేటి వెంకట్రావు ను ఎన్నుకున్నారు. ట్రెజరర్ కె రవి, మొలకల ఉమామహేశ్వరి వెంకరెడ్డి వెంకటేష్ ధనలక్ష్మి కోటేశ్వరి మంజుల రాజు తదితరులను మెంబర్స్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2036 ఒలంపిక్స్ లో ప్రకాశం జిల్లా నుండి ఎక్కువమంది క్రీడాకారులు పాల్గొనే లాగా కృషి చేస్తామని తెలిపారు. వివిధ క్రీడా సంఘాలతో సమస్యలను పరిష్కరించి సమన్వయం చేసి ముందుకు వెళుతూ ప్రతి ఒక్క క్రీడాకారుడికి ప్రోత్సాహకారంగా క్రీడాభారతి ప్రకాశం జిల్లా కమిటీ అండగా ఉంటుందని తెలిపారు.

25న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఉద్యోగాలకు పరీక్ష

విశాలాంధ్ర - బాపట్ల : ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఇన్ ఏపీ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఉద్యోగాలకు ఈనెల 25వ తేదీన బాపట్లలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలో 200 మంది అభ్యర్థులు ఏపీపీఎస్సీ పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. వారి కోసం సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగు తుందన్నారు. ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుంద న్నారు. ఉదయం 8.30 గంటల తర్వాత అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు.పరీక్షకు హాజరయ్యే జిల్లాలోని అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన సూచించారు.

తూర్పు సత్రం ఆస్తులను పరిరక్షణకు ముందుంటా :ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పేరం గరుడచలం నాయుడు తూర్పు సత్రం ఆస్తులను ఏ ఒక్క వ్యక్తికి,ఏ ఒక్క సంస్థకి చెందినవి కావని ఆస్తుల పరిరక్షణకు తాను ముందుటానని ఎమ్మెల్యే కోనా రఘుపతి తెలిపారు. ఆయన నివాసంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు సత్రంలో కొంత బాగాన్ని ఐవోసీకి లీజు ఇచ్చినట్లు తనకు తెలిసిందని లీజును రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు.రానున్న రోజుల్లో ప్రజల ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగిస్తా మన్నారు.ఇప్పటికే దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌తో మాట్లాడి లీజును రద్దు చేయాలని కోరామన్నారు.లేని పక్షంలో కోర్టును ఆశ్రయించి లీజును రద్దు చేయిస్తానన్నారు.తూర్పు సత్రం లీజు వ్యవహారంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదని బాపట్ల ప్రజల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ప్రజల అదృష్టం మేరకే ఏదైనా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేసి సుందర వనంగా తీర్చి దిద్దుతానన్నారు.అపర కర్మలు చేసుకోవడానికి ప్రత్యేక భవనం నిర్మిస్తున్నామని త్వరలోనే భవన నిర్మాణం పూర్తి చేస్తారన్నారు.అత్యవసర సమయాలలో అపర కర్మలు చేసుకునే ప్రజలకి వసతి ప్రత్యేక గదులు నిర్మిస్తామన్నారు.వాటి ద్వారా వచ్చే ఆదాయంతో పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం స్కాలర్‌షిప్‌ల రూపంలో అందజేస్తామన్నారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం

విశాలాంధ్ర - చీరాల : విద్యార్థులలో విజ్ఞానం పెరగాలంటే పుస్తక పఠనంతోనే సాధ్యమని గ్రంథ పాలకురాలు ధనమ్మ అన్నారు.గురువారం చీరాల శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ధనమ్మ మాట్లాడుతూ మేధావులంతా పుస్తక పఠనం చేసిన వారేనని వేసవిలో విద్యార్థులను గ్రంథాలయానికి అలవాటు చెయ్యాలన్నారు. అనంతరం విద్యార్థు లకు మాస్టారు జిలానీ మ్యాథ్స్ చెప్పారు. ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మొగదారమ్మ శిడిమాను మహోత్సవాలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం గ్రామ దేవత,మత్స్యకారుల ఇలవేల్పు శ్రీ మొగదారమ్మ తల్లి శిడిమాను మహోత్సవాలు గురువారంతో వైభవంగా ముగిశాయి.ఈ మహోత్సవాల్లో భాగంగా చివరి రోజు అమ్మవారికి భక్తులు పసుపు,కుంకుమలతో నైవేద్యాలు సమర్పించారు. ఉదయం నుంచి భక్తులు ఆలయానికి తరలివెళ్ళి అమ్మ వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మొక్కుబడులు తీర్చు కున్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావుతోపాటు వైసీపీ యువ నాయకులు మోపిదేవి రాజీవ్,వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌ కర్యాలు కల గకుండా ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

భట్టిప్రోలు బౌద్ధ స్తూపాన్ని అభివృద్ధి చేయాలి

- ఆదిఆంధ్ర నవ బుద్ధిష్టు సొసైటీ అధ్యక్షులు దోవా రమేష్ రాంజీ

విశాలాంధ్ర - రేపల్లె : మానవాళి జీవన విధానానికి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వంతో కూడిన విధానమే శరణ్యమని ప్రబోధించిన బుద్ధుని మార్గమును ఎంచుకొని బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో కులాలు, మతాలు,ప్రాంతాలు వారీగా విడిపోయి ఉన్నటువంటి భారత సమూహాన్ని భిన్నత్వంలో ఏకత్వంలో ఒక ఘాటిన కట్టివేసి భారతావనికి అంబేద్కర్ నవ బుద్ధుడైనాడని ఆదిఆంధ్ర నవ బుద్ధిష్టు సొసైటీ అధ్యక్షుడు న్యాయవాది దోవా రమేష్ రాంజీ కొనియాడారు.బుద్ధ పూర్ణిమను పురస్కరించుకుని గురువారం జిల్లా భట్టిప్రోలు మండలం కోళ్ల పాలెం గ్రామంలో బుద్ధుని విగ్రహం వద్ద బుద్ధ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ రాంజీ మాట్లాడుతూ రేపల్లె ప్రాంతం పర్యాటక కేంద్రముగా అభివృద్ధి చెందాలంటే పురాతన బౌద్ధ క్షేత్రమైనటువంటి భట్టిప్రోలు బౌద్ధ స్తూపము ప్రభుత్వం అభివృద్ధి చేయవలసినటువంటి అవసరం ఉందన్నారు.పది సంవత్సరాల క్రితమే నలభై అడుగుల బుద్ధ విగ్రహం ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినప్పటికీ పాలక ప్రభుత్వాలు శ్రద్ధ చూపకపోవడంతో విగ్రహం నిర్మాణాన్ని నోచుకోకపోవడం శోచనీయమన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో ఆదిఆంధ్ర నవబుద్ధి సొసైటీ తరపున బౌద్ధమును వ్యాప్తి చెందించి కృష్ణానది పరివాహక ప్రదేశంలో బౌద్ధ ఆరామంను నిర్మించడానికి సొసైటీ కృషి చేస్తుందన్నారు.ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గొర్రెముచ్చు శాంత కుమార్ గుంటి సురేష్ కుమార్‌లు మాట్లాడుతూ తెనాలి డెల్టా ప్రాంతంలో అంబేద్కరిజం బుద్ధిజం కోసం గోవతోటి లాజరస్,గుడిమోటి దయారత్నంల పాత్ర మరపు రానిది అన్నారు.తొలుత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు అనమాల బ్రహ్మేశ్వర రావు,కూరపాటి కిషోర్ ,నవ బుద్ధిష్టు సొసైటీ సభ్యులు పంతగాని నాగేశ్వరరావు,కర్ర బాబు రావు,పోతారు లంక శివ వెంకటేశ్వరరావు, అంబేద్కర్ యూత్ నాయకులు జక్కాల భాను, దోవా రఘు, గాడిల్ల బాబ్జి,నీలా వాసుబాబు,మేరుగ కిరణ్ కుమార్,కోలాట నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

తొలి సామాజిక విప్లవకారుడు బుద్ధుడు

- ఫోరం కార్యదర్శి డాక్టర్ సాయిబాబు

విశాలాంధ్ర - బాపట్ల : బుద్ధుడు తొలి సామాజిక విప్లవకారుడని ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు తెలిపారు.బుద్ధ జయంతి సందర్భంగా గురువారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ మానవులలో కుల ఆధిపత్యాన్ని గౌతమ బుద్ధుడు తీవ్రంగా వ్యతిరేకించాడని,మానవులందరూ సమానులేనని ఆయన నిర్ద్వందంగా ప్రకటించారన్నారు. సమాజంలోని మూఢ ఆచారాలు,అంధ విశ్వాసాలపై గళమెత్తాడు, పీడిత జనుల విముక్తిని ఆయన కాంక్షించారన్నారు. ప్రజల భాషయిన పాళీ భాషను ప్రచారమాధ్యమంగా ఎన్నుకున్నారన్నారు. స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం వంటివి భావనలకు తొలిసారిగా ఆయన ప్రాణం పోశారు.హేతువాద దృష్టితో సమాజంలోని సంక్షోభాన్ని ఆయన పరిష్కరించారు.కుల అసమానతలను వ్యతిరేకించి, సంక్షేమ రాజ్యానికి బాటలు వేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కె.శ్రీదేవి,ఎన్నికల డిటి శ్రీనివాసులు, ఆర్ఐ ఎల్లమంద, సిబ్బంది మణికంఠ,సాగర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

గవినివారిపాలెంలో కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని గవినివారిపాలెం గ్రామంలో చీరాల రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఈ నెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో చీరాల నియోజకవర్గం నుండి తెదేపా,భాజపా,జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్న మద్దులూరి మాల కొండయ్యపై ఈ గ్రామంలో దాడి జరిగింది.ఆయన కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి.ఈ సంఘటనల దృష్ట్యా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా గవినివారిపాలెంలోని ప్రతి ఇంటినీ తనిఖీలు నిర్వహించారు.రౌడీ షీటర్లకు వారి ఇంటి వద్దే కౌన్సిలింగ్ నిర్వహించారు. జూన్ 4న ఎన్నికల లెక్కింపు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పచ్చిరొట్ట విత్తనాలు అనగా జీలుగా జనుము పిల్లి పెసరలు రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి టి. బాలాజీ గంగాధర్ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ జీలుగా 37: 50 కింటాలు,బటర్బి జనుము 23 క్వింటాలు,పిల్లి పెసర 40 క్వింటాళ్లు మండలానికి చేరాయని నేటి నుండి రైతులు రైతు భరోసా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులకు కలిసి సబ్సిడీ పోను మిగిలిన పైకం చెల్లించి విత్తనాలను పొందాలన్నారు.ప్రభుత్వ ధర జీలుగా కేజీ 88 రూపాయలు ఉండగా సబ్సిడీ రూ.44ల పోను 44 రూపాయలు చెల్లించి తీసుకోవాల న్నారు. అలాగే జనుము కూడా రూ.88లు ఉండగా 44 సబ్సిడీ పోను రూ.44లు చెల్లించాలన్నారు. పిల్లి పెసర రూ.134 రూపాయలు ఉండగా 67 సబ్సిడీ పోను రూ.67 రూపాయలు చెల్లించి విత్తనాలను పొందాలన్నారు.

రేపల్లెలో చెత్త తొలగింపు

- విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలో క్షీణిస్తున్న పారిశుధ్యంపై పాలకులు అధికారుల చర్యలు ఏవి అంటూ ఫోటోలతో ప్రముఖంగా విశాలాంధ్ర దినపత్రికలో వార్త ప్రచురించడం జరిగింది. ఇందుకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ శేషాద్రి వెంటనే మునిసిపల్ పారిశుధ్య అధికారి సురేంద్ర కుమార్‌ను పిలిపించి సంబంధిత మున్సిపల్ పారిశుధ్య మేస్త్రీలను సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.వెంటనే జెసిబి యంత్రం సహాయంతో పేరుకుపోయిన చెత్త కుప్పలు వ్యర్థ పదార్థాలు డస్ట్ బిన్నులలో నిండిపోయి ఉన్న చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించే చర్యలు చేపట్టారు.ఇలాగే ప్రతిరోజు చెత్తాచెదారం కుప్పలు కుప్పలుగా రోడ్లపై వార్డులలో వీధులలో ప్రధాన రహదారుల్లో పేరుకుపోకుండా ఏరోజుకారోజు వెంటనే తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ సంబంధిత మున్సిపల్ పారిశుధ్య అధికారిని సిబ్బందిని ఆదేశించారు.క్షీణిస్తున్న పారిశుధ్యం పై స్పందించిన మున్సిపల్ కమిషనర్ అధికారులకు పట్టణ ప్రజలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుండి 'పది' సప్లిమెంటరీ పరీక్షలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఈ నెల 24వ తేదీ నుండి జూన్ నెల 3వ తేదీ వరకు పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరుగనున్నాయని ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు.పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగనున్నాయి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8.45 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్స్ ఇప్పటికే అధికారిక వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు, విద్యార్థులు తమ వివరాలు నమోదు చేసి నేరుగా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు.